# వేగుచుక్క

పీడిత ప్రజల గొంతుక...

TELUGU DAILY NEWS

www.veguchukkanews.com

నిజామాబాద్ మంగళవారం 06 ఆగష్టు 2024

వెల: రూ.3/- పేజీలు : 4 సంపుటి:02 సంచిక: 09

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD







# తెలంగాణకు రండి.. పెట్టుబడులు పెట్టండి



## తెలంగాణకు అత్యధిక పెట్టుబడులు తీసుకురావడంలో భాగస్వాములు కావాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అమెరికాలోని తెలుగు రాష్ట్రాల ప్రవాసులకు పిలుపునిచ్చారు.

**హైదరాబాద్:** తెలంగాణకు అత్యధిక పెట్టుబడులు తీసుకురావడంలో భాగస్వాములు కావాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అమెరికాలోని తెలుగు రాష్ట్రాల ప్రవాసులకు పిలుపునిచ్చారు. సీఎం రెండో రోజు పర్యటనలో భాగంగా న్యూజెర్సీలో జరిగిన ఆత్మీయ సమ్మేళనానికి అధిక సంఖ్యలో ప్రవాసులు తరలివచ్చారు. భారీ ర్యాలీతో ముఖ్యమంత్రికి ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా జరిగిన సభలో రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. 'తెలంగాణ మీ జన్మభూమి. అక్కడ మీరు పెట్టిన ప్రతి పెట్టుబడికి తప్పకుండా ప్రయోజనం ఉంటుంది. అత్యుత్తమ ప్రతిఫలం ఉంటుంది. మన ప్రాంత అభివృద్ధిలో భాగస్వాములైతే అన్నింటికీమించి సంతృప్తి బోనస్‌గా లభిస్తుంది. అంతర్జాతీయ కంపెనీలు (ఎంఎన్‌సీ) రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేలా ప్రోత్సహించండి' అని కోరారు.

ఉపాధి కల్పన, నైపుణ్యాల వృద్ధికి ప్రాధాన్యం

"గత సంవత్సరం పీసీసీ అధ్యక్షుని హోదాలో అమెరికా వచ్చా. పదేళ్ల పాటు సాగిన దుష్పరిపాలనకు, విధ్వంసాలకు విముక్తి పలికి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాకే మళ్లీ వస్తానని చెప్పా. నేను ఇచ్చిన మాట నిలబెట్టుకున్నా. ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని మా ప్రభుత్వం నిలబెట్టుకుంటుంది. రైతులకు ఏకకాలంలో రూ.2 లక్షల రుణమాఫీతో పాటు, పెట్టుబడి రాయితీగా రైతు భరోసా, నిరుద్యోగులకు ఉద్యోగాలు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రూ.500కు వంట గ్యాస్ సిలిండర్, నిరుపేదలకు 200 యూనిట్ల ఉచిత గృహ విద్యుత్తు, ఉపాధ్యాయులకు పదోన్నతులు, విద్యార్థులకు నాణ్యమైన విద్య పథకాలను అమలు చేశాం. ఇది ప్రారంభం మాత్రమే. భవిష్యత్తు ప్రణాళికలతో మా ప్రభుత్వం ముందుకు వెళుతోంది. మా పరిపాలనపై ఎలాంటి అపోహలు, ఆందోళనలకు తావులేదు. సమ్మిళిత ఆర్థిక వృద్ధిని వేగంగా సాధిస్తాం.

## మా కోరిక నెరవేరింది

ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రికి స్వాగతం పలికిన ఓవర్సీస్ కాంగ్రెస్ పార్టీ అమెరికా అధ్యక్షుడు మొహిందర్‌సింగ్ గిల్జియాన్ మాట్లాడుతూ.. 'మిమ్మల్ని ముఖ్యమంత్రిగా చూడాలన్న మా కోరిక నెరవేరింది. ఇప్పుడు రాహుల్‌గాంధీని భారత ప్రధానిని చేయడానికి మనమందరం కష్టపడాలి' అని పేర్కొన్నారు. సాఫ్ట్‌వేర్, ఫార్మా, వ్యాక్సిన్లు, ఆరోగ్య సంరక్షణ, కృత్రిమ మేధ రంగాల్లో తెలంగాణ కీలకంగా ఎదగాలని ఆకాంక్షించారు.

## హైదరాబాద్‌లో కాగ్నిజెంట్ కొత్త సెంటర్

10 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో క్యాంపస్

దాదాపు 15 వేల మంది యువతకు ఉద్యోగాలు

అమెరికాలో సీఎం రేవంత్‌తో కంపెనీ సిఇవో చర్చలు


2వ

## పరిశ్రమలు పెట్టే యువతకు అన్ని విధాల సాయం

మధిర ఇండస్ట్రియల్ పార్కుకు శంకుస్థాపన

వ్యవసాయంతో పాటు పరిశ్రమలకు ప్రోత్సాహం

డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క వెల్లడి


2వ

## పరవళ్లు తొక్కుతున్న కృష్ణమ్మ



**నాగార్జునసాగర్** ఎగువన వర్షాల నేపథ్యంలో వరద కృష్ణమ్మ పరవళ్లు తొక్కుతూ పూర్తిగా నిండడానికి వస్తుంది. ఉదయం 10:57 గంటలకు నీటిపారుదల శాఖ చీఫ్ ఇంజనీర్ సీఈ నాగేశ్వరరావు ఈఈ మల్లికార్జున రావు ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం 16 క్రస్ట్ గేట్లను 5 అడుగుల మేరకు ఎత్తినారు. ఎగువ నుండి వస్తున్న వరద పట్టి దశల వారీగా మొత్తం 16 గేట్లు ఎత్తి దిగువకు నీటిని విడుదల చేస్తున్నామని సీఈ నాగేశ్వరరావు తెలియజేశారు. భారీ వర్షాలకు తోడు ఎగువన కర్నాటక, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్ అన్ని ప్రాజెక్టులు పొంగి పొరుతుండడంతో నాగార్జునసాగర్ డ్యామ్ కు భారీ వరద పోటెత్తడం జరుగుతుంది. త సంవత్సరంలో ఆగస్టులో ఈసారి కూడా ఆగస్టులోనే నాగార్జున సాగర్ డ్యామ్ గరిష్ట నీటి మట్టానికి చేరుకోవడంతో గేట్లు తెరచుకున్నాయి. ఎగువన శ్రీశైలం డ్యామ్ వద్ద అన్ని గేట్లు ఎత్తేసి నాలుగు లక్షలకు పైగా వరద దిగువనకు వదులుతున్నారు. దీంతో ఈ వరద వేగంగా

సాగర్‌కు చేరుకుంటోంది. శ్రీశైలానికి ఎగువ నుంచి 4,00,491 క్యూసెక్కుల వరద నీరు వచ్చి

చేరుతుండటంతో 590 అడుగులకు గాను 583 అడుగుల నీరు ప్రస్తుతం చేరింది. సాగర్ యొక్క మొత్తం టిఎంసిలో 312

గాను 290 టీఎంసీలు నీళ్లు ఉన్నాయి గేట్ల ద్వారా43 వేల 986 క్యూసెక్కుల నీరు దిగువనకు విడుదల చేశారు.మొత్తానికి ఇన్ ఎ÷-లో 3 లక్షల 23 వేల 331 క్యూసెక్కుల వరద కొనసాగుతుంది. ఔట్ ఎ÷-లో లక్షా 63 వలే 220 క్యూసెక్కులు. కుడి ఎడమ కాలువల ద్వారా మొత్తానికి ఔట్ ఎ÷-లో 83 వేల 549

క్యూసెక్కుల వరద వచ్చే చేరుతుంది. ప్రవాహానికి అనుగుణంగా దిగువకు నీటి విడుదల చేస్తున్నారు.

వరద పెరిగే కొద్దీ మరికొన్ని గేట్లు కూడా ఎత్తి విడుదల చేస్తామని అధికారులు చెబుతున్నారు..

## సెప్టెంబర్‌లో కశ్మీర్ అసెంబ్లీ ఎన్నికలు

**న్యూఢిల్లీ:** జమ్మూ కశ్మీర్‌లో సెప్టెంబర్‌లో అసెంబ్లీ ఎన్నికలు జరుగుతాయని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి వెల్లడించారు. రాష్ట్రంలో అభివృద్ధి పనులు వేగంగా సాగేందుకు, ఉగ్రవాదాన్ని అంతం చేసేందుకు బీజేపీకి ఓటు వేయాలని ప్రజలను కోరారు. ఐదేళ్ల కిందట ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని ప్రభుత్వం ఆర్టికల్ 370ని రద్దు చేసిందన్నారు. దాంతో జమ్మూ కశ్మీర్‌లో పాక్, గూఢచార సంస్థ, ఐఎస్‌ఐ కార్యకలాపాలు చాలా వరకు అరికట్టగలిగామని కేంద్రమంత్రి పేర్కొన్నారు. జమ్మూకశ్మీర్‌లో బీజేపీ ఎన్నికల ఇన్‌ఛార్జ్‌గా కేంద్రమంత్రి జి కిషన్‌రెడ్డిని బీజేపీ అధిష్ఠానం నియమించిన విషయం తెలిసిందే. ఆర్టికల్ 370ని రద్దు చేసి ఐదో వార్షికోత్సవం సందర్భంగా జమ్మూలోని బానా సింగ్ స్టేడియంలో పార్టీ నిర్వహించిన 'ఏకాత్మ మహోత్సవ్' పాల్గొని, ఆయన ప్రసంగించారు. ఆయన ప్రసంగిస్తూ.. సెప్టెంబర్‌లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయని, ఆర్టికల్ 370ని రద్దు చేసి, బీజేపీని పొడిగిస్తూ వచ్చిన మార్పులను చూసి ప్రజలు బీజేపీని పూర్తి మెజారిటీతో అధికారంలోకి తీసుకువస్తారనే నమ్మకం ఉందన్నారు. ఇదిలా ఉండగా.. సుప్రీంకోర్టు ఇచ్చిన సెప్టెంబర్ 30 గడువులోగా అసెంబ్లీ ఎన్నికలు నిర్వహించేందుకు ఈసీ ఏర్పాట్లు చేస్తున్నది. ఎన్నికల నిర్వహణకు అవసరమైన సన్నాహాలను సమీక్షించేందుకు ఈసీ బృందం ఈ నెల 8 నుంచి 10వ తేదీ వరకూ జమ్మూకశ్మీర్‌లో పర్యటించబోతున్నది. ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్‌కుమార్, ఎన్నికల కమిషనర్లు జ్ఞానేష్ కుమార్, ఎస్ఎస్ సంధు అక్కడ పర్యటించనున్నారు. మొదట రాజకీయ పార్టీలతో తొలుత కమిషన్ సమావేశం కానున్నది. సీఈవో, ఎస్పీఎన్‌వో, సెంట్రల్ ఫోర్సెస్ కోఆర్డినేటర్‌తోనూ సమీక్షించనున్నారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, డీజీపీ, జిల్లా ఎన్నికల అధికారులు, ఎస్పీలతో కమిషన్ సమావేశమై ఎన్నికల సహకాలపై సమీక్షించనున్నారు. ఈ నెల 10న జమ్మూలో పర్యటించి ఎన్‌ఫోర్స్‌మెంట్ ఏజెన్సీలతో సమావేశమై.. ఆ తర్వాత మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించే అవకాశం ఉన్నది.



## బంగ్లా పరిణామాలతో భారత్ అప్రమత్తం

**ఢాకా:** బంగ్లాదేశ్ లో రిజర్వేషన్ ఆందోళన పతాక స్థాయికి చేరుకోవడం, ప్రధాని షేక్ హసీనా అధికార నివాసంపై ఉవ్వెత్తున ఆందోళనకారులు దాడి చేయడం, దీనికి కొద్ది క్షణాలకు ముందే ఆమె తన పదవికి రాజీనామా చేసి సి-130 ఆర్మీ ఎయిర్‌క్రాఫ్ట్‌లో దేశం విడిచిపెట్టడం వంటి పరిణామాలు శరవేగంగా చోటుచేసుకున్న క్రమంలో ఆర్మీ చీఫ్ వాకరుజ్జమాన్ దేశంలో సైనికపాలన ప్రకటించారు. విపక్ష పార్టీలతో సంప్రదించి దేశంలో మధ్యంతర ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్నట్టు ప్రకటించారు. మరి కాసేపట్లోనే అధ్యక్షుడు మహ్మద్ షహబుద్దీన్‌ను కలుసుకోనట్టు తెలిపారు. ప్రజలంతా హింసకు దూరంగా ఉండాలని టీవీలో దేశ ప్రజలను ఉద్దేశించి పిలుపునిచ్చారు. బంగ్లాదేశ్ ఆర్మీ చీఫ్‌గా జూన్ 23న వాకరుజ్జమాన్ (58) బాధ్యతలు చేపట్టారు. మూడేళ్ల పాటు పదవీకాలంలో ఉంటారు. ఢంకాలో 1966లో ఆయన జన్మించారు. జనరల్ మహమ్మద్ ముస్తఫిజుర్ రెహ్మాన్ కుమార్తెను వివాహమాడారు. ముస్తఫిజుర్ రెహ్మాన్ 1997 నుంచి 2000 వరకూ ఆర్మీ చీఫ్‌గా పనిచేశారు. వాకరుజ్జమాన్ డిఫెన్స్ స్టడీస్‌లో మాస్టర్ డిగ్రీ చేశారు. నేషనల్ యూనివర్శిటీ ఆఫ్ బంగ్లాదేశ్ పూర్వవిద్యార్థి కూడా. లండన్ కింగ్స్ కాలేజీ డిఫెన్స్ స్టడీస్‌లో ఎంఏ చేశారు. దేశ ఆర్మీ చీఫ్‌గా పగ్గాలు చేపట్టానికి ముందు ఆరు నెలలు చీఫ్ ఆఫ్ జనరల్ స్టాఫ్‌గా పనిచేశారు. మూడు దశాబ్దాల కెరీర్‌లో ఆయన షేక్ హసీనాతో సన్నిహితంగా పనిచేశారు. పీఎంఓ కింద పనిచేసే ఆర్మ్డ్ ఫోర్సెస్ డివిజన్‌కు ప్రిన్సిపల్ స్టాఫ్ ఆఫీసర్‌గా కూడా ఉన్నారు. ప్రభుత్వ ఉద్యోగాల్లో రిజర్వేషన్ల అంశం బంగ్లాదేశ్ లో తీవ్ర అల్లర్లకు కారణమైంది. ఇప్పటికే ఆ దేశంలో వందల సంఖ్యలో నిరసనకారులు మృతి చెందారు. ఆదివారం ఒక్క రోజే పోలీసులు జరిపిన కాల్పుల్లో 100 మంది నిరసనకారులు చనిపోయారు. దీంతో ఆందోళనలు మరింత తీవ్రమయ్యాయి. షేక్ హసీనా రాజీనామా చేయాలని నిరసనకారులు పిలుపునిచ్చారు. దేశం అట్టుడుకుతున్న వేళ.. సోమవారం మధ్యాహ్నం ప్రధాని పదవికి షేక్ హసీనా రాజీనామా సమర్పించారు. అనంతరం రక్షణ నిమిత్తం ఆమె సీ-130 మిలటరీ విమానంలో భారత్‌కి పయనమయ్యారు. ఇకపోతే బంగ్లాదేశ్‌లో శాంతిభద్రతలు పూర్తిగా గాడితప్పాయి. ప్రధాన మంత్రి అధికారిక నివాసంలో భారీ దోపిడీ జరిగింది. గత నెల రోజులుగా దేశ వ్యాప్తంగా జరుగుతున్న అల్లర్ల వేళ ప్రధాని హసీనా రాజీనామా చేసి దేశం విడిచి భారత్‌కు పారిపోయిన సంగతి తెలిసిందే. దీంతో వేలాది మంది నిరసన కారులు ప్రధాని ఇంటిని ముట్టడించారు. ప్రధాన ద్వారం గేట్లు దూకి వందల మంది ప్రధాని నివాసపు కాంపౌండ్ లోకి ప్రవేశించారు. పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ.. ఇంట్లోకి చొరబడి లోపల మొత్తం లూటీ చేశారు. ఎన్నో రకాల వస్తువులను ఎత్తుకెళ్లారు. విలువైన ఫర్నీచర్‌ను ధ్వంసం చేశారు. ప్రధాని నివాసంలో ఉన్న చికెన్, చేపలు, కూరగాయలను కూడా వదలకుండా మొత్తం ఎత్తుకుపోయారు.






## మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లికి నిరాశ

**అమరావతి:**నెల్లూరు సెంట్రల్ జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్న వైసీపీ మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణా రెడ్డికి హైకోర్టులో మరోసారి నిరాశే మిగిలింది. ఆయన దరఖాస్తు చేసుకున్న బెయిల్ పిటిషన్లపై ఇవాళ విచారణ చేపట్టిన హైకోర్టు.. ఎలాంటి నిర్ణయం చెప్పకుండానే వాయిదా వేసింది. తదుపరి విచారణను వచ్చే వారానికి వాయిదా వేస్తున్నట్లు తెలిపింది. కాగా, గన్నవరం టీడీపీ కార్యాలయాన్ని ధ్వంసం చేసిన కేసులో వైసీపీ నేతల బెయిల్ పిటిషన్లపై కూడా హైకోర్టు విచారణ చేపట్టింది. తదుపరి విచారణను ఈ నెల 8వ తేదీకి వాయిదా వేసింది. పోలింగ్ రోజు రెంటచింతల మండలం పాల్వాయి గేటు పోలింగ్ కేంద్రంలో ఈవీఎం ధ్వంసం చేయడం, అడ్డుకోబోయిన టీడీపీ పోలింగ్ ఏజెంట్‌పై దాడి చేయడంతో పిన్నెల్లి రామకృష్ణారెడ్డిపై పల్నాడు జిల్లా పోలీసులు కేసు నమోదు చేశారు.

## ఢిల్లీ మద్యం కేసులో కేజ్రీకి చుక్కెదురు

### సిబిఐ అరెస్ట్‌ను సమర్థించిన కోర్టు



న్యూఢిల్లీ,: మద్య విధానం కుంభకోణంలో దిల్లీ సీఎం, ఆప్ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ కు చుక్కెదురైంది. మద్యం విధానంలో అక్రమాలపై సీబీఐ అరెస్టును సమర్థించింది. తన అరెస్ట్‌ను సవాలు చేస్తూ కేజ్రీవాల్ పిటిషన్ దాఖలు చేయగా.. జస్టిస్ నీనా బన్సల్ కృష్ణ నేతృత్వంలోని ధర్మాసనం ఆ పిటిషన్‌ను కొట్టి వేసింది. సరైన కారణం లేకుండా అరెస్ట్ జరిగిందనడానికి తగిన ఆధారాలు లేవని పేర్కొంది. బెయిల్ కోసం చేసుకున్న దరఖాస్తునూ కొట్టి వేసింది. అయితే, బెయిల్ కోసం ట్రయల్ కోర్టుకు దరఖాస్తు చేసుకోవాలని సూచించింది. దిల్లీ మద్యం విధానం కేసులో మనీలాండరింగ్ ఆరోపణలపై తొలుత కేజ్రీవాల్‌ను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ఈ ఏడాది మార్చి 21న అరెస్ట్ చేసింది. ఈ కేసులో ఊరట లభించినప్పటికీ.. మద్యం విధానంలో అక్రమాలపై కేసు నమోదు చేసిన సీబీఐ.. తిహాడ్ జైల్లో కేజ్రీవాల్‌ను సీబీఐ అరెస్ట్ చేసింది. మనీలాండరింగ్ కేసులో జులై 12న సుప్రీంకోర్టు మధ్యంతర బెయిల్ మంజూరై నప్పటికీ.. సీబీఐ కేసు కారణంగా ఆయన ప్రస్తుతం కేజ్రీవాల్ జైల్లో ఉన్నారు.

# హైదరాబాద్‌లో కాగ్నిజెంట్ కొత్త సెంటర్



హైదరాబాద్: ప్రపంచ స్థాయిలో ఐటి రంగంలో పేరొందిన కాగ్నిజెంట్ కంపెనీ తెలంగాణలో భారీ విస్తరణ ప్రణాళికకు ముందుకు వచ్చింది. హైదరాబాద్‌లో దాదాపు 15 వేల మంది ఉద్యోగులకు పని కల్పించేలా కొత్త సెంటర్ నెలకొల్పనున్నట్లు ప్రకటించింది. ఇరవైవేల మంది ఉద్యోగులు ఉండేలా పది లక్షల చదరపు అడుగుల స్థలంలో ఈ సెంటర్ ను స్థాపించనుంది. అమెరికా పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఐటి శాఖ మంత్రి శ్రీధర్ బాబు, సిఎస్ శాంతికుమారి కాగ్నిజెంట్ సీఈవో రవికుమార్, కంపెనీ ప్రతినిధి బృందంతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా జరిగిన చర్చల సందర్భంగా ఈ ఒప్పందం జరిగింది. గత ఏడాది ముఖ్యమంత్రి బృందం దావోస్ పర్యటన సందర్భంగానే ఈ ఒప్పందానికి పునాదులు పడ్డాయి. సాంకేతికత, కొత్త ఆవిష్కరణలకు అభివృద్ధి కేంద్రంగా హైదరాబాద్ అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. అందుకే కాగ్నిజెంట్ కంపెనీ హైదరాబాద్ లో తమ కంపెనీ విస్తరణకు మొగ్గు చూపింది. టెక్నాలజీ, ఇన్నోవేషన్ హబ్‌గా సత్తా చాటుకుంటున్న హైదరాబాద్‌లో తమ కంపెనీ విస్తరించటం సంతోషంగా ఉందని కాగ్నిజెంట్ సీఈవో ఎస్.రవికుమార్ అన్నారు. హైదరాబాద్ లో నెలకొల్పే కొత్త సెంటర్ ప్రపంచవ్యాప్తంగా ఉన్న తమ క్లయింట్లకు మెరుగైన సేవలందించేందుకు ఉపయోగ పడుతుందని అన్నారు. ఐటీ సేవలతో పాటు కన్సల్టింగ్ లో అత్యాధునిక పరిష్కారాలను అందిస్తుందని చెప్పారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మెషిన్ లెర్నింగ్, డిజిటల్ ఇంజనీరింగ్ ,క్లౌడ్ సొల్యూషన్స్‌తో సహా వివిధ అధునాతన సాంకేతికతలపై కొత్త కేంద్రం ప్రత్యేకంగా దృష్టి సారిస్తుంది. టి రంగానికి మరింత అనుకూలమైన వాతావరణం కల్పించేందుకు తమ ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందని ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడారు. కాగ్నిజెంట్ కంపెనీ కొత్త సెంటర్ ఏర్పాటుతో ప్రపంచ టెక్నాలజీ కంపెనీలన్నీ హైదరాబాద్ ను తమ ప్రధాన గమ్యస్థానంగా ఎంచుకుంటాయని అభిప్రాయపడ్డారు. కాగ్నిజెంట్ కంపెనీకి తమ ప్రభుత్వం తగినంత మద్దతు ఇస్తుందని ప్రకటించారు. కొత్త సెంటర్ ఏర్పాటుతో వేలాది మంది యువతకు ఉద్యోగాలతో పాటు రాష్ట్ర ఆర్థిక వ్యవస్థపై సానుకూల ప్రభావం ఉంటుందని అన్నారు. ల్గ÷దరాబాద్ తో పాటు తెలంగాణలోని ఇతర టైర్-2 నగరాలలో కూడా ఐటీ సేవలను విస్తరించాలని ముఖ్యమంత్రి చేసిన సూచనకు కంపెనీ ప్రతినిధులు సానుకూలత వ్యక్తం చేశారు. ఇప్పటికే ప్రముఖ టెక్ కంపెనీలన్నీ హైదరాబాద్ వైపు చూస్తున్నాయని, ఇక్కడ కొత్త కేంద్రాన్నిస్థాపించాలనే కాగ్నిజెంట్ నిర్ణయం హైదరాబాద్ వృద్ధికి దోహదపడుతుందని ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు అభిప్రాయపడ్డారు.

## కవిత రెగ్యులర్ బెయిల్ విచారణ



న్యూఢిల్లీ: దేశ వ్యాప్తంగా పెను సంచలనం సృష్టించిన ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఇప్పట్లో తీహార్ జైలు నుంచి బయటికి వచ్చే మార్గాలు ఏ మాత్రం కనిపించట్లేదు. ఇప్పటికే బెయిల్ పిటిషన్‌ను పలుమార్లు పక్కన పెట్టిన రౌస్ అవెన్యూ కోర్టు.. సోమవారం నాడు డీఫాల్ట్ బెయిల్ పిటిషన్ విచారణను వాయిదా వేసింది. ఆగస్టు-7 కు తదుపరి విచారణను వాయిదా వేస్తున్నట్లు జడ్జ్ కావేరి భవేజా స్పష్టం చేశారు. సీనియర్ అడ్వకేట్ అందుబాటులో లేకపోవడంతో కేసును మరో రోజుకు వాయిదా వేయాలని కోరిన కవిత తరపు లాయర్ కోర్టును కోరారు. ఈ క్రమంలో తదుపరి విచారణను జడ్జ్ కావేరి భవేజా వాయిదా వేశారు. అయితే రౌస్ అవెన్యూ కోర్టులో ఎల్లుండి ఏం జరుగుతుందో ఏమో అని బీఆర్ఎస్‌లో టెన్షన్ పెరిగిపోయింది. కాగా.. కవితను మార్చి- 15న తొలుత ఈడీ, ఆ తర్వాత ఏప్రిల్- 11న సీబీఐ అరెస్టు చేసిన విషయం తెలిసిందే. ఈడీ, సీబీఐ పెట్టిన రెండు కేసుల్లోనూ సాధారణ బెయిల్ ఇవ్వాలన్న పిటిషన్‌ను గతంలోనే ట్రయల్ కోర్టు కొట్టివేసింది. ఈ ఆదేశాలను ఢిల్లీ హైకోర్టులో సవాల్ చేయగా అక్కడా నిరాశే ఎదురైంది. ఈ నేపథ్యంలోనే ట్రయల్ కోర్టులోనే మళ్లీ బెయిల్ పిటిషన్ దాఖలు చేశారు. దీన్ని జూలై- 22న విచారించిన ట్రయల్ కోర్టు జడ్జి కావేరి బవేజా కేసును సోమవారానికి(ఆగస్టు-05) వాయిదా వేశారు. దీనిపై ఎలాంటి నిర్ణయం వెలువడుతుందనేది ఆసక్తికరంగా మారిన ఈ పరిస్థితుల్లో మరోసారి విచారణ వాయిదా పడింది. ఇదిలా ఉంటే.. తిహాడ్ జైలులో ఉన్న కవితను ఆమె సోదరుడు, మాజీ మంత్రులు కల్వకుంట్ల కేటీఆర్, తన్నీరు హరీశ్‌రావు ఇవాళ కలిసే అవకాశం ఉన్నట్లు బీఆర్ఎస్ వర్గాలు చెబుతున్నాయి.

## సైన్యం చేతుల్లోకి బంగ్లాదేశ్



**ఢాకా:** బంగ్లాదేశ్‌లో చోటుచేసుకున్న హింసాత్మక ఘటనలతో పరిస్థితి చేజారింది. దాంతో సైన్యం రంగంలో దిగింది. దేశం మొత్తం దాని నియంత్రణలోకి వచ్చింది. ఆర్మీ చీఫ్ వాకర్-ఉజ్-జమాన్ దేశ ప్రజలను ఉద్దేశించి ప్రసంగిస్తూ.. త్వరలో తాత్కాలిక ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తామని వెల్లడించారు. నిరసనకారులు హింసామార్గాన్ని విడనాడాలని పిలుపునిచ్చారు. దీనికి ముందు షేక్ హసీనాకు ఆర్మీ అల్టిమేటం ఇచ్చినట్లు తెలుస్తోంది. ఆమె పదవి నుంచి దిగిపోయేందుకు 45 నిమిషాల సమయం ఇచ్చినట్లు పలు వార్తా కథనాలు పేర్కొన్నాయి. ఈ క్రమంలోనే రాజీనామా చేసి, సురక్షిత ప్రాంతానికి వెళ్లిపోయినట్లు సమాచారం. ఇదిలా ఉంటే.. త్రిపుర రాజధాని అగర్తలకు హసీనా చేరుకున్నారని తెలుస్తుంది. అక్కడి నుంచి లండన్‌కు వెళ్లనున్నారని సమాచారం. ఈ పరిణామాల వేళ.. బంగ్లాదేశ్ ప్రధాని షేక్ హసీనా కుమారుడు సాజీద్ వాజెద్ జాయ్ ఫేస్‌బుక్‌లో పోస్టు పెట్టారు. అధికారాన్ని చేజిక్కించుకోవాలని యత్నించే ప్రతిఒక్కరిని అడ్డుకోవాలని సైన్యాన్ని కోరారు. ప్రజలను, ఈ దేశాన్ని సురక్షితంగా ఉంచడం మీ బాధ్యత. ఎన్నిక కాని ప్రభుత్వం అధికారంలో కూర్చోవడానికి ఒక్క నిమిషం కూడా అనుమతించొద్దు. ప్రధానిని గద్దె దించితే మనం సాధించిన అభివృద్ధి అంతా మట్టిలో పోసినట్టవుతుంది. తిరిగిమళ్లీ పుంజుకోలేదు. మనం అలాంటి పరిస్థితిని కోరుకోం అని ఫేస్‌బుక్‌లో పోస్టు పెట్టారు. ఆయన ప్రధానికి ఇన్ఫర్మేషన్ అండ్ కమ్యూనికేషన్ టెక్నాలజీ అడ్వైజర్‌గా పనిచేస్తున్నారు.

# స్కిల్ కేసులో బాబు బెయిల్ పిటిషన్ రద్దు కేసు వాయిదా వేసిన సుప్రీం కోర్టు



**న్యూఢిల్లీ:**స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు బెయిల్ రద్దు పిటిషన్‌పై విచారణ సుప్రీంకోర్టులో మరోసారి వాయిదా పడింది. చంద్రబాబు బెయిల్ రద్దు చేయాలంటూ ఏపీ సీఐడీ పిటిషన్ దాఖలు చేయగా... సోమవారం విచారణకు వచ్చింది. అయితే ప్రభుత్వం తరపు న్యాయవాది మారినట్లు కోర్టుకు న్యాయవాదులు తెలియజేశారు. ప్రభుత్వం నుంచి తగిన సూచనలు తీసుకోవాల్సి ఉన్నందున వాయిదా వేయాలని లాయర్స్ కోరారు. దీంతో నాలుగు వారాల్లో చెప్పాలని జస్టిస్ బేలా ఎం త్రివేది ఆదేశించారు. రెండు వారాలు వాయిదా వేయాలని.. తర్వాత విచారణ చేపట్టాలని చంద్రబాబు తరపు సీనియర్ న్యాయవాది సిద్దార్ధ లూథ్రా సుప్రీం ధర్మాసనాన్ని కోరారు. లూథ్రా విజ్ఞప్తితో తదుపరి విచారణను జస్టిస్ బేలా ఎం త్రివేది, జస్టిస్ సతీష్ చంద్ర శర్మ ధర్మాసనం రెండు వారాలు వాయిదా వేసింది. చంద్రబాబు కుటుంబం అధికారులను బెదిరిస్తోందని, వెంటనే బెయిల్ రద్దు చేయాలని గత వాదనల సందర్భంగా ప్రభుత్వం తరపు న్యాయవాదులు కోరారు. అధికారంలోకి వచ్చాక దర్యాప్తు అధికారుల సంగతి చూస్తామని చంద్రబాబు కొడుకు లోకేష్ బెదిరిస్తున్నారని.. ఆ అంశంపై ఐఏ దాఖలు చేశామని కోర్టుకు న్యాయవాది వెల్లడించారు. టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత రెడ్ డైరీలో ఉన్న అధికారులను సస్పెండ్ చేయడం, లేదా చర్యలు తీసుకుంటామని లోకేష్ ప్రసంగాలు చేస్తున్నారని కోర్టుకు తెలియజేశారు. చంద్రబాబు బెయిల్ షరతులు ఉల్లంఘిస్తున్నారని ప్రభుత్వ న్యాయవాది పేర్కొన్నారు. అయితే చంద్రబాబు బెయిల్ షరతులు ఉల్లంఘించడం లేదని బాబు తరపు న్యాయవాది సిద్దార్ధ లుథ్రా సుప్రీంకోర్టుకు తెలిపారు. లోకేష్ మాట్లాడితే బెయిల్ షరతుల ఉల్లంఘన ఎలా అవుతుందని ప్రశ్నించారు. దీనికి సంబంధించిన వివరాలతో ఇంటర్‌లొకేటరీ అప్లికేషన్ దాఖలు చేసినట్లు ప్రభుత్వ తరపు లాయ చెప్పగా.. ప్రభుత్వం దాఖలు చేసిన ఐఏ ఎక్కడుందని న్యాయమూర్తి బేలా ఎం త్రివేదీ ప్రశ్నించారు. చంద్రబాబు కుటుంబం ఒక డైరీ పెట్టి... అందులో అధికారుల పేర్లు నమోదు చేస్తున్నట్లు చెపుతోందని, తాము అధికారంలోకి వస్తే... అందరిపై చర్యలు తీసుకుంటామని బెదిరిస్తోందని ప్రభుత్వం తరపు న్యాయవాది కోర్టుకు తెలిపారు. ఈ పిటిషన్ ప్రధాన ఉద్దేశం ఏమిటని ప్రభుత్వ న్యాయవాదులను జస్టిస్ బేలా త్రివేది ప్రశ్నించారు. బెయిల్ రద్దు చేయాలని కోరుతున్నట్లు ప్రభుత్వ న్యాయవాది చెప్పారు. స్కిల్ కేసులో బెయిల్ మంజూరు తర్వాత... చాలా పరిణామాలు చోటు చేసుకున్నాయని, నిందితుడి కుటుంబ సభ్యులు అధికారులను, దర్యాప్తు సంస్థను బెదిరిస్తున్నారన్న ప్రభుత్వ లాయర్ అన్నారు. వెంటనే బెయిల్ రద్దు చేయడానికి అనేక కారణాలు ఉన్నాయని, తక్షణం విచారణ చేపట్టాలని ప్రభుత్వ తరపు న్యాయవాది కోరారు. ప్రభుత్వ ఐఏ కనిపించకపోవడంతో విచారణను సుప్రీం ధర్మాసనం వాయిదా వేసింది. ఈరోజు మరోసారి విచారణకు రాగా... ప్రభుత్వం తరపు న్యాయవాది మారినట్లు కోర్టుకు న్యాయవాదులు తెలపడంతో మరోసారి విచారణ రెండు వారాలకు సుప్రీం ధర్మాసనం వాయిదా వేసింది.

## పరిశ్రమలు పెట్టే యువతకు అన్ని విధాల సాయం




**ఖమ్మం:**యువత పరిశ్రమలు పెట్టేందుకు ముందుకొస్తే రుణాలతో పాటు అన్ని వసతులు కల్పిస్తామని తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. ఖమ్మం జిల్లా మధిర నియోజక వర్గంలోని ఎండపల్లిలో ఇండస్ట్రియల్ పార్కు పనులకు భట్టి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..మధిరలో ఏర్పాటవుతున్న ఇండస్ట్రియల్ పార్కు రాష్ట్రానికి రోల్ మోడల్‌గా ఉండాలన్నారు. సమాజంలోని అన్ని వర్గాలనూ ప్రోత్సహించాలన్నదే ప్రభుత్వ లక్ష్యం. మధిర పట్టణ విస్తరణకు కావాల్సిన బైపాస్ రోడ్లు నిర్మిస్తాం. ఇండస్ట్రియల్ పార్కుకు రూ.44కోట్లు కేటాయించాం. విద్య, వ్యవసాయక, పారిశ్రామిక కేంద్రంగా మధిరను నిలుపుతాం. వ్యవసాయంతో పాటు పరిశ్రమలు, సేవా రంగాలను అభివృద్ధిచేసుకొని సమగ్రాభివృద్ధి సాధించాలి. గ్రామాల్లో ఉన్నవారు పరిశ్రమల వైపు మళ్లితే ప్రభుత్వం అన్ని రకాలుగా ప్రోత్సాహమిచ్చేందుకు సిద్ధంగా ఉందని అన్నారు. రాష్ట్రంలోని యువత పరిశ్రమలు పెట్టేందుకు ముందుకు వస్తే రుణాలు ఇప్పిస్తాని.. అందుకు తగ్గ వసతులు కల్పిస్తామన్నారు. స్వయం సహాయక సంఘాల మహిళలకు ప్రతి ఏడాది 20వేల కోట్ల వడ్డీ లేని రుణాలు మంజూరు చేస్తున్నామని తెలిపారు. ఈ డబ్బులు ఎక్కడ పెట్టుబడి పెట్టాలనే ఆలోచన వారికి ఉండదని.. అందుకే ప్రభుత్వమే పరిశ్రమలు, వ్యాపారానికి సంబంధించిన ప్రాజెక్టు రిపోర్టు, బ్యాంకు రుణాలు, మార్కెటింగ్ వసతులు కల్పించి పారిశ్రామిక రంగంలో వారిని ప్రోత్సహిస్తామని తెలిపారు. ఇలాంటి బృహత్తర కార్యక్రమానికి మధిర నియోజకవర్గంలో పునాది పడిందన్నారు. ఎప్పుడూ వ్యవసాయం అని ఒకే రంగంపై ఆధారపడితే క్లిష్ట పరిస్థితులు వచ్చినప్పుడు ఇబ్బందులు పడతామని... వ్యవసాయంతో పాటు పరిశ్రమలు, సేవా రంగాలను అభివృద్ధి చేసుకొని సమగ్ర అభివృద్ధి సాధిస్తే సమాజానికి మేలు జరుగుతుందన్నారు. గ్రామాల్లో బాగా చదువుకున్న వారు ఉన్నారని.. అందరికీ ఉద్యోగాలు రావని.. గ్రామాల్లో ఉన్నవారు పరిశ్రమల వైపు మళ్ళితే ప్రభుత్వం అన్ని రకాలుగా ప్రోత్సహించేందుకు సిద్ధంగా ఉందన్నారు. ఇదే దేశ భవిష్యత్తుకు మంచిదని తెలిపారు. గ్రామాల్లో వ్యాపారం చేసేవారు సమాజంలో మారిన పరిస్థితులకు అనుగుణంగా వ్యాపారాన్ని అభివృద్ధి చేసుకోవాలన్నారు. గ్రామాల్లో వ్యాపారం చేసేవారు మరింత ముందుకు వెళ్లేందుకు బ్యాంకుల నుంచి సకాలంలో రుణాలు ఇప్పించి వ్యాపారులను కాంగ్రెస్ ప్రభుత్వం ప్రోత్సహిస్తుందన్నారు. మధిరలో ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటు చేయడం దశాబ్దాల కల అన్నారు. 55 ఎకరాల్లో నిర్మించనున్న పార్కుకు 44 కోట్ల నిధులు కేటాయించామని తెలిపారు. మధిర పార్కు పనులకు వెంటనే టెండర్లు పిలిచి వేగంగా పనులు ప్రారంభిస్తామని తెలిపారు. నిరుద్యోగ యువత పరిశ్రమల వైపు వచ్చేందుకు విస్తృతంగా ప్రచారం కల్పించాలని అధికారులను ఆదేశించారు.మధిర ఇండస్ట్రియల్ పార్కును అనుసంధానించేందుకు రెండు వైపులా రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేశామన్నారు. ఇతర ప్రాంతాల నుంచి వచ్చి యువత ఈ పారిశ్రామిక ప్రాంతాన్ని సందర్శించేలా తీర్చిదిద్దాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇండస్ట్రియల్ పార్కులో తక్కువ ధరలకే ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు ప్లాట్లు కేటాయిస్తామని.. కేటాయింపులో ఎస్సీ, ఎస్టీ, బీసీలతోపాటు మహిళలకు రిజర్వేషన్లు కల్పిస్తామన్నారు. సమాజంలో ఉన్న అన్ని వర్గాలను ప్రోత్సహించాలన్నదే తమ ప్రభుత్వ ఉద్దేశమన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధానికి మధిర సమీపంలో ఉందని.. విజయవాడ-నాగపూర్, దేవరపల్లి గ్రీన్ ఫీల్డ్ హైవేలు మధిర నియోజకవర్గం మీదుగా వెళు తున్నాయని.. ఇవి అభివృద్ధికి మూల స్తంభాలుగా పనిచేస్తాయని తెలిపారు.

# సైబర్ నేరాల అడ్డుకట్టకు కృషి



**హైదరాబాద్:** టెక్నాలజీ పెరిగిన తర్వాత సైబర్ బాబులు బాగా రెచ్చిపోతున్నారు. ఇన్నాళ్లు ఇలాంటి వారిని గుర్తించడం కఠినంగానే ఉండేది కానీ వారితో పాటు పోలీసులు కూడా కొత్త పంథాలను ఎంచుకోవడంతో ఇలాంటి దాడులకు పాల్పడేవారిని గుర్తించి వారి నుంచి సొమ్మును దాదాపుగా రికవరీ చేస్తున్నారు. ముఖ్యంగా సైబర్ నేరాల్లో బాధితుల నుంచి నేరగాళ్లు కాజేసిన సొమ్మును తిరిగి తీసుకొచ్చేందుకు తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో తీవ్రంగా కృషి చేస్తోంది. ఇందులో భాగంగా గత ఐదు నెలల వ్యవధిలో తెలంగాణ లీగల్ సర్వీసెస్ అథారిటీతో కలిసి పోగొట్టుకున్న బాధితుల సొమ్ము రూ.85.05 కోట్లు, అందులో సైబరాబాద్, హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలోవే రూ.36.8 కోట్లు తిరిగి బాధితులకు ఇచ్చినట్లు అధికారులు తెలిపారు. దీంతోపాటు సైబర్ నేరాలకు సంబంధించి దీర్ఘకాలంగా బ్యాంకుల వద్ద నిలిచిపోయిన బాధితుల సొమ్మును లోక్ ఆదాలత్‌ద్వారా కూడా వారికి ఇప్పించినట్లు తెలిపారు. సైబర్ నేరాల్లో బాధితులు పోగొట్టుకున్న సొమ్మును వారి ఫిర్యాదు ద్వారా ఫ్రీజ్ చేసిన తర్వాత వాటిని 457 సెక్షన్ కింద దర్యాప్తు అధికారి కోర్టులో పిటిషన్ ఫైల్ చేస్తే కోర్టుల అనుమతితో వాటిని బాధితులకు తిరిగి ఇచ్చే అవకాశం ఉందన్నారు. కేవలం హైదరాబాద్?లోనే కాకుండా అన్ని జిల్లాల్లో కూడా దీనిపై అవగాహన కల్పిస్తున్నట్లు ఆమె తెలిపారు. ఇలా ఇప్పటివరకు 6,449 పిటిషన్లకు సంబంధించిన రూ.85.05 కోట్లను బాధితులకు తిరిగి ఇచ్చినట్లు పేర్కొన్నారు. ఇలా పోలీసులు, న్యాయ వ్యవస్థ కలిసి ఆర్థిక సైబర్? నేరాల్లో బాధితులకు న్యాయం చేకూర్చుతోందని అధికారులు వెల్లడించారు.

వేగుచుక్క
పీడిత ప్రజల గొంతుక...
TELUGU DAILY NEWS




మంగళవారం 06 ఆగష్టు 2024



## పాఠశాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్.

**వేగుచుక్క న్యూస్,జుక్కల్(కామారెడ్డి) ఆగస్టు 5**

జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వన్ సోమవారం ఉదయం జుక్కల్ మండల కేంద్రంలో గల కస్తూర్బా గాంధీ పాఠశాలను ఆకస్మిక తనిఖీ నిర్వహించారు, ఈ సందర్భంగా ఆటెండర్ రిజిస్టర్ పరిశీలించడమే కాకుండా విద్యాబోధన, పాఠశాలలు ఉన్న అన్ని సౌకర్యాలు పట్ల విద్యార్థినిలకు అడిగి తెలుసుకున్నారు. దీంతోపాటు అమ్మ ఆదర్శ పాఠశాలలు భాగంగా జరిగిన పనులను ప్రత్యేక అధికారి అశ్వినితో అడిగి వివరాలు తెలుసుకున్నారు, ప్రతి ఒక్కరూ సమయపాలన పాటిస్తూ నాణ్యమైన విద్యాబోధన అందించాలని ఆదేశించారు.

# విద్యార్థి ప్రీతమ్ కుటుంబానికి అండగా ఉంటాం.

## -టీయూ రిజిస్ట్రార్ ప్రో" యాదగిరి.

**వేగుచుక్క న్యూస్, బిక్నూరు, ఆగస్టు 5**



విద్యార్థి ప్రీతమ్ కుటుంబానికి అండగా ఉంటాం ఉంటామని టీయూ రిజిస్ట్రార్ ప్రో" యాదగిరి అన్నారు. సౌత్ క్యాంపస్ విద్యార్థి గత శుక్రవారం రోడ్డు ప్రమాదంలో మరణించగా, సోమవారం సౌత్ క్యాంపస్ లో సంతాప సభ నిర్వహించారు. విద్యార్థి ప్రీతమ్ చిత్రపటానికి రిజిస్ట్రార్ ప్రో" యాదగిరి, ప్రో" అరుణ, అధ్యాపకులు విద్యార్థులు నివాళులు అర్పించారు. మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా రిజిస్ట్రార్ మాట్లాడుతూ, ఈ సంఘటన ఊహించనిదని అన్నారు. అందరితో కలుపుగోలుగా ఉండే విద్యార్థి అకస్మాత్తుగా ప్రమాదానికి గురి అయి మరణించటం అందరికీ దిగ్భ్రాంతి ని కలిగించిందని అన్నారు. విశ్వవిద్యాలయం నుండి వీలున్న పద్ధతులతో విద్యార్థి కుటుంబానికి అండగా నిలుస్తామని అన్నారు. విద్యార్థులు తగు జాగ్రత్తలు తీసుకోవాలి అని సూచించారు.

**ప్రీతమ్ ది నిరుపేద కుటుంబం**

సౌత్ క్యాంపస్ ప్రిన్సిపల్ డా.సుధాకర్ గౌడ్ మాట్లాడుతూ, విద్యార్థి ఆకస్మిక మరణం సౌత్ క్యాంపస్ ను దుఃఖ సాగరంలో ముంచిందని అన్నారు. ఘటన జరిగిన వెంటనే స్పందించి వార్డెన్, డిపార్ట్మెంట్ హెడ్ లను అప్రమత్తం చేసి తగు చర్యలు తీసుకున్నామని, కానీ అప్పటికే ఘోరం జరిగిపోయింది అని ఆవేదన వ్యక్తం చేసారు. విద్యార్థి ప్రీతమ్ కుటుంబం నిరుపేద కుటుంబం, ఒక గది, రేకుల ఇల్లు ఉందని, అతనికి అమ్మ నాన్న, చెల్లి ఉన్నారని, నాన్న కూడా ప్రమాదంలో గాయపడి కదల లేని స్థితిలో, అమ్మ గుండెకు సంబంధించి అనారోగ్యంతో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆ కుటుంబానికి సౌత్ క్యాంపస్ అండగా ఉంటుందని తెలిపారు. ఏ రకంగా ఆ కుటుంబాన్ని ఆదుకోవచ్చో ఆయా మార్గాలను అన్వేషిస్తున్నమని అన్నారు.

**ప్రభుత్వం ఆదుకోవాలి :**

విద్యార్థులు మాట్లాడుతూ, జరిగిన ఘటనను తలచుకొని కన్నీరు పెట్టుకున్నారు. ఆటో డ్రైవర్ నిర్లక్ష్యం తమ స్నేహితుడి ప్రాణాన్ని బలిగొందని ఆవేదన వ్యక్తం చేశారు. కనీసం ఆ ఆటో కు ఇన్సూరెన్స్ కూడా లేదని తెలిపారు. ఫిట్నెస్ లేని, లైసెన్సులు లేని, ఇన్సూరెన్స్ లు లేని ఆటోలు రోడ్డు పై తిరుగుతుంటే ప్రభుత్వం చర్యలు తీసుకోక పోవటం దారుణం అన్నారు. ఎప్పటికప్పుడు చెకింగ్ లు లేకపోవటం ఇందుకు కారణం అన్నారు. ఎన్నో ఆశలతో భవిష్యత్ కళలతో క్యాంపస్ కు వచ్చిన విద్యార్థి,కుటుంబానికి అండగా నిలబడతాడనుకున్న విద్యార్థి మరణం ఆ కుటుంబానికి తీరని లోటని అన్నారు. నిరుపేద అయిన ఆ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని అన్నారు. అందుకు కామారెడ్డి ప్రజాప్రతినిధులు చొరవ తీసుకోవాలని అన్నారు. అలాగే ఆటో డ్రైవర్ పై కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. కార్యక్రమానికి అధ్యాపకులు డా.నారాయణ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో సౌత్ క్యాంపస్ వైస్ ప్రిన్సిపాల్ డా.రాజేశ్వరి,అధ్యాపకులు డా.లలిత, డా.ప్రతిజ్ఞ, డా.హరిత, డా.అంజయ్య, డా.వీరభద్రమ్, డా.మోహన్ బాబు, హాస్టల్ వార్డెన్ లు డా.యాలద్రి, డా.సునీత, ఏపీఆర్ఓ డా.సరిత పిట్ల, డా.రమాదేవి, వైశాలి, దిలీప్, డా .వెంకట్ రెడ్డి, డా.ఇంద్రకరణ్, డా.పోతన్న, డా.కనకయ్య, డా.రమేష్, డా.శ్రీనివాస్, సునీల్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.





# తెలంగాణ కోసం


## పరితపించిన జయశంకర్



**వరంగల్:** నిజాం కాలంనాటికే తెలంగాణ ప్రాంతంలో గొలుసు చెరువులు చాలా ఉండేవి. ఉద్దేశ పూర్వకంగానే వాటిని నాశనం చేశారు. తెలంగాణ వస్తే మొదటగా ఈ చెరువులను పునరుద్ధరించాలి. అన్నీ సాధ్యం కాకపోవచ్చు.. అయినా వీటిని బాగుచేస్తే.. గ్రామీణ ఆర్థిక వ్యవస్థ సస్యశ్యామలం అవుతుంది. దివంగత ప్రొఫెసర్ జయశంకర్ సార్ కన్న కలలు ఇవి. తెలంగాణ ఏర్పాటు వల్ల స్వయం సమృద్ధి సాధిస్తామని బలంగా నమ్మి, జీవితాంతం తెలంగాణ ఏర్పాటు కోసం అహరహరం శ్రమించారు. ఇప్పుడు జలవనరుల విషయంలో కృషి జరగాలని ఆనాటి జయశంకర్ సార్ కలలు గుర్తు చేస్తున్నాయి. ఇక నిజాం కాలంలో విద్య, వైద్యం రెండూ ఉచితమే.. అయితే వీటన్నింటిని వారు నాశనం చేశారు. అభివృద్ధి అంటారు కానీ వాళ్లు ఇక్కడ ఒక్క ఆసుపత్రినిగానీ, కాలేజీనిగానీ కట్టారా అని జయశంకర్ సార్ తరచూ ప్రశ్నించేవారు. తెలంగాణ వస్తే ముఖ్యంగా వనరుల కొరత ఉండదు. ఇప్పుడు వాటిని ఇష్టానుసారంగా, అక్రమంగా తరలించుకుపోతున్నారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత మన పైసలు మనం వాడుకుంటాం. అన్నిటికన్నా ముఖ్యమైనది ఏంటంటే? ఈ ప్రాంతంలో ప్రజాస్వామిక సంస్కృతిని ఉమ్మడి ప్రభుత్వాలు ధ్వంసం చేశాయి. ఉద్యమాలను అణచివేసే పేరుతో బీభత్సం సృష్టించారు. అడుగడుగున పోలీస్ రాజ్యమే ఉంది. అందుకే ప్రజాస్వామిక సంస్కృతి తిరిగి స్థాపించబడాలి. అది జరిగితేనే మిగతా కార్యక్రమాలు జరుగుతాయి. తెలంగాణలో ఇవన్నీ సాధ్యమే.. ఎందుకంటే తెలంగాణ ప్రజల్లో ఆ చైతన్యం ఉంది కనుక అని మనసారా నమ్మిన వ్యక్తి దివంగత తెలంగాణ సిద్దాంతకర్త కొత్తపల్లి జయశంకర్ సార్. తెలంగాణ సిద్దాంతకర్తగా పేరుపొందిన ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ ఆగష్టు 6, 1934వ సంవత్సరంలో జన్మించారు. జూన్ 21, 2011లో తెలంగాణ ఏర్పడకుండానే మరణించారు. హనుమకొండ జిల్లా, ఆత్మకూరు మండలం పెద్దాపూర్ గ్రామశివారు అక్కంపేటలో జన్మించారు. తెలుగు, ఉర్దూ, హిందీ, ఇంగ్లీషు భాషల్లో మంచి ప్రావీణ్యం ఉన్న జయశంకర్ తెలంగాణ ఉద్యమానికే తన జీవితాన్ని అంకితం చేసి ఆజన్మ బ్రహ్మచారిగా జీవించారు. ఆర్థికశాస్త్రంలో పీహెచ్‌డి పట్టా పొంది, ప్రిన్సిపాల్‌గా, రిజిస్ట్రార్‌గా పనిచేసి కాకతీయ విశ్వవిద్యాలయం వైస్–ఛాన్సలర్ వరకు ఉన్నత పదవులు పొందారు. 1969 తెలంగాణ ఉద్యమంలోనూ, అంతకు ముందు నాన్ ముల్కీ ఉద్యమంలో, సాంబార్– ఇడ్లీ గోబ్యాక్ ఉద్యమంలో పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీ ఏర్పాటులో కె.చంద్రశేఖరరావుకు సలహాదారుగా, మార్గదర్శిగా వెన్నంటి నిలిచారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఆవశ్యకతపై పలు పుస్తకాలు రచించారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కళ్ళారా చూడాలని తరుచుగా చెప్పే జయశంకర్ 2011 జూన్ 21న ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటుకు ముందే మరణించారు. జయశంకర్ తల్లి మహాలక్ష్మి, తండ్రి లక్ష్మీకాంత్‌రావు. ఆయనకు ముగ్గురు అన్నదమ్ములు, ముగ్గురు అక్కచెల్లెళ్లు ఉన్నారు. జయశంకర్ తల్లిదండ్రులకు రెండో సంతానం. సొంత కుటుంబాన్ని నిర్మించుకోకుండా తెలంగాణ ఉద్యమానికే తన జీవితాన్ని అంకితం చేసి ఆజన్మ బ్రహ్మచారిగా మిగిలిపోవడమే గాకుండా..తెలంగాణ కోసం నిరంతరం తపించిన ఓ ఉద్యమదీప్తిగా నిలిచారు. బెనారస్, అలీగఢ్ విశ్వవిద్యాలయాలనుంచి ఆర్థికశాస్త్రంలో పట్టా అందుకున్న జయశంకర్ ఉస్మానియా విశ్వవిద్యాలయంలో పీహెచ్‌డీ చేశాడు. 1975 నుంచి 1979 వరకు వరంగల్ లోని సీకేఎం కళాశాల ప్రిన్సిపాల్‌గా పనిచేశాడు. 1979 నుంచి 1981 వరకు కాకతీయ విశ్వవిద్యాలయం రిజస్ట్రార్‌గా, 1982 నుంచి 1991 వరకు సీఫెల్ రిజిస్ట్రార్‌గా, 1991 నుంచి 1994 వరకు అదే యూనివర్శిటీకి ఉపకులపతిగా పనిచేశాడు. అధ్యాపకుడిగా ఆయన ఎంతో మందికి మార్గనిర్దేశం చేశారు. వృత్తిపట్ల నిబద్ధతను, తెలంగాణ ఉద్యమం పట్ల చిత్తశుద్ధిని వారిలో నూరిపోశారు. ఎమ్జన్సీ కాలంలో ఆయన సీకేఎం కళాశాలకు ప్రిన్సిపల్‌గా పనిచేశారు. సీకేఎం కళాశాల అంటేనే జిల్లాలో విప్లవ విద్యార్థి ఉద్యమానికి కేంద్రంగా అప్పట్లో పేరుండేంది. విప్లవకవి వరవరరావు లాంటి వాళ్లు ఆ కాలేజీలో అధ్యాపకులుగా వ్యవహరించారు. ఎమ్జన్సీ గడ్డురోజుల్లో ఆయన కళాశాలను నడిపి ఎంతో మంది విద్యార్థుల్ని, అధ్యాపకుల్ని ఆయన నిర్బంధం నుంచి కాపాడారు. ఆయన అధ్యాపకుడిగా హన్మకొండలోని మల్టీపర్పస్ స్కూల్లో మొదట తెలుగు బోధించారు. ఒక అధ్యాపకున్ని విద్యార్థులు గుర్తుపెట్టుకోవడం సర్వసాధారణమే కానీ ఒక అధ్యాపకుడే తన విద్యార్థుల్ని గుర్తుపెట్టుకొని పేరుపెట్టి పిలవడం ఒక్క జయశంకర్ కే సాధ్యం అంటూ ఆయనకు తనకు 35 ఏళ్ల అనుబంధం ఉందని, ప్రముఖ సాహితివేత్త రామశాస్త్రి కన్నీళ్లపర్యంతమయ్యారు. జయశంకర్ విద్యార్థుల్లో అనేక మంది దేశవిదేశాల్లో ప్రస్తుతం ప్రముఖ స్థానంలో ఉన్నారు. వీరిలో కేయూ మాజీ ప్రొఫెసర్ ఎన్. లింగమూర్తి, ప్రొఫెసర్ కూరపాటి వెంకటనారాయణ, ప్రొఫెసర్ కే. సీతారామావు తదితరులు అనేక మందికి ఆదర్శ గురువు జయశంకర్. తెలంగాణా ఉద్యమంలో 1969 తెలంగాణా ఉద్యమంలో చురుగ్గా పాల్గొన్నాడు. 1952 లో జయశంకర్ నాన్ ముల్కీ ఉద్యమంలో, సాంబార్, ఇడ్లీ గోబ్యాక్ ఉద్యమంలో పాల్గొన్నాడు. తెలంగాణ, ఆంధ్ర రాష్ట్రాల విలీనాన్ని వ్యతిరేకిస్తూ విద్యార్థి నాయకుడిగా ఆయన 1954 లో ఫజల్ అలీ కమిషన్‌కు నివేదిక ఇచ్చాడు. కె.సి.ఆర్‌కు సలహాదారుగా, మార్గదర్శిగా తోడ్పాటు అందించాడు. తెలంగాణా రాష్ట్ర ఏర్పాటు ఆవశ్యకతపై ఆయన పుస్తకాలు రాశాడు. తెలంగాణలోనే కాకుండా, దేశంలోని ఇతర ప్రాంతాల్లో, విదేశాల్లో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఆవశ్యకత గురించి ప్రసంగాలు చేశాడు. జయశంకర్ తన ఆస్తిని, జీవితాన్ని తెలంగాణ కోసం అంకితం చేశాడు.

# తాగునీటి సరఫరాను మెరుగుపర్చాలి.

**వేగుచుక్క న్యూస్,నిజామాబాద్, ఆగస్టు 05**



**బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి.**

**కలెక్టర్ తో కలిసి ఫిల్టర్ బెడ్, వాటర్ ట్యాంకులు పరిశీలన.**

: రక్షిత మంచినీటిని అందించి ప్రజల ఆరోగ్యాలను పరిరక్షించేలా తాగునీటి సరఫరా వ్యవస్థను మరింతగా మెరుగుపర్చాలని బోధన్ ఎమ్మెల్యే పి.సుదర్శన్ రెడ్డి అధికారులకు సూచించారు. స్వచ్ఛదనం–పచ్ఛదనం కార్యక్రమంలో భాగంగా సోమవారం కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతుతో కలిసి బోధన్ పట్టణంలోని వాటర్ ఫిల్టర్ బెడ్, పంప్ హౌస్ తో పాటు వివిధ ప్రాంతాలలో గల మంచినీటి ట్యాంకులను ఎమ్మెల్యే పరిశీలించారు. ఫిల్టర్ బెడ్ లో నీటిని శుద్ధి చేస్తున్న విధానాన్ని, పంప్ హౌస్ ల పనితీరును, ఎలక్ట్రికల్ ప్యానెల్ బోర్డులు, వాటర్ పైప్ లైన్ తదితర వాటిని తనిఖీ చేశారు. శుద్ధి చేసిన జలాల నాణ్యతను టెస్టింగ్ యంత్రం ద్వారా స్వయంగా తనిఖీ చేశారు. ప్రతిరోజు ఎంత పరిమాణంలో నీటిని శుద్ధి చేస్తున్నారు... పట్టణంలోని అన్ని ప్రాంతాలకు తాగునీరు సరఫరా అవుతోందా అని ఎమ్మెల్యే, కలెక్టర్ అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. పెరిగిన జనాభా అవసరాలకు అనుగుణంగా నూతన పంప్ హౌస్ ను, ఆయా ప్రాంతాల్లో ట్యాంకుల నిర్మాణాల కోసం ప్రతిపాదనలు సమర్పించి, అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. వాటర్ ట్యాంకులు, పంప్ హౌస్ నిర్మాణాల కోసం ప్రతిపాదించిన స్థలాలను ఎమ్మెల్యే, కలెక్టర్ సందర్శించి, అధికారులకు సూచనలు చేశారు. వర్షాకాలంలో వ్యాధులు ముప్పిరిగొనే అవకాశాలు ఉన్నందున తాగునీటి విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని హితవు పలికారు. తాగునీటి సరఫరా తీరును అనునిత్యం పర్యవేక్షించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఎక్కడ కూడా పైప్ లైన్ లీకేజీలు లేకుండా చూడాలని, శుద్ధి చేసిన తాగునీటి నాణ్యతను పరిశీలించేందుకు ప్రతిరోజు వాటర్ టెస్టింగ్ జరపాలని సూచించారు. వాటర్ ట్యాంకులను క్రమం తప్పకుండా శుభ్రం చేయిస్తూ నీటిని క్లోరినేషన్ జరిపించాలని అన్నారు. తాగునీటి విషయంలో నిర్లక్ష్యానికి తావిస్తే ఉపేక్షించబోమని హెచ్చరించారు. ఎమ్మెల్యే వెంట బోధన్ ఆర్డీవో అంబదాస్ రాజేశ్వర్ ఆర్ డబ్ల్యు ఎస్ ఈ ఈ రాకేష్ వివిధ శాఖల అధికారులు స్థానిక ప్రజాప్రతినిధులు ఉన్నారు.

# పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలి.

## - కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు.

**వేగుచుక్క న్యూస్,నిజామాబాద్, ఆగస్టు 05**

ప్రభుత్వ విద్యా సంస్థలు, అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అధికారులను ఆదేశించారు. నందిపేట్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆదర్శ పాఠశాల, కళాశాలను కలెక్టర్ సోమవారం ఆకస్మికంగా సందర్శించారు. కిచెన్, డైనింగ్ హాల్, స్టోర్ రూమ్, డార్మెటరీ, క్లాస్ రూం లను పరిశీలించారు. విశాలమైన ఆవరణ కలిగి ఉన్న ఈ పాఠశాలలో పిచ్చి మొక్కలు పెరిగి ఉండడాన్ని గమనించిన జిల్లా పాలనాధికారి, తక్షణమే వాటిని శుభ్రం చేయించి మొక్కలు నాటించాలని అధికారులను ఆదేశించారు. ప్రతీచోట ప్రభుత్వ బడులు, వసతి గృహాలు, అన్ని కార్యాలయాలలో పరిసరాలను శుభ్రంగా ఉంచాలని, పచ్ఛదనాన్ని పెంపొందించి ఆహ్లాదకర వాతావరణం నెలకొల్పాలని సూచించారు.. స్వచ్ఛదనం–పచ్ఛదనం కార్యక్రమంలో భాగంగా ఈ నెల 8న పెద్ద ఎత్తున మొక్కలు నాటేలా ప్రణాళికాబద్ధంగా ఏర్పాట్లు చేసుకోవాలని, ఆలోపు ప్రభుత్వ కార్యాలయాలు, విద్యా సంస్థల ఆవరణలను శుభ్రం చేయించాలని సూచించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలని, పాఠశాల ప్రవేశమార్గంలోనే అందరికీ కనిపించే విధంగా మెనూ బోర్డును ఏర్పాటు చేయాలని ప్రిన్సిపాల్ శాంతికుమారిని ఆదేశించారు. మోడల్ స్కూల్, కళాశాలలో నీటి వసతి పెంపొందించేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. అంతకుముందు కలెక్టర్ అయిలాపూర్ లోని ఎస్సీ బాలుర వసతి గృహాన్ని సందర్శించారు. శిథిలావస్థకు చేరిన పురాతన భవనాన్ని పరిశీలించి, దాని స్థానంలో సుమారు రూ. 2.46 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించాలని రూపొందించిన ప్రతిపాదనల విషయమై ఈ.ఈ దేవిదాస్ కు పలు వివరాలు అడిగి తెలుసుకున్నారు. నందిపేట్–నిజామాబాద్ ప్రధాన మార్గంలో అవెన్యూ ప్లాంటేషన్ లో భాగంగా రోడ్డుకు ఇరువైపులా మొక్కలు నాటుతున్న ఉపాధి హామీ కూలీలను పలకరించారు. వారితో కలిసి కలెక్టర్ కూడా స్వయంగా మొక్క నాటారు. ప్రతి రోజు కూలీ డబ్బులు ఎన్ని వస్తున్నాయని ప్రశ్నించగా, సగటున రూ.200 వరకు గిట్టుబాటు అవుతోందని కూలీలు తెలిపారు. పెండింగ్ లో ఉన్న వేతన బకాయిలు మంజూరు చేయిస్తానని కలెక్టర్ వారికి తెలిపారు. కలెక్టర్ వెంట మండల ప్రత్యేక అధికారి జగన్నాథ చారీ, ఎంపీడీఓ శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.



# రుణమాఫీ కాని వారి వివరాల సేకరణ


**హైదరాబాద్:** రాష్ట్రంలో రుణమాఫీ కానీ రైతులకు బీఆర్ఎస్ పార్టీ అండగా నిలవాలని నిర్ణయించింది. లక్ష కానీ, లక్షన్నరలోపు కానీ బ్యాంకులో రుణం తీసుకొని ఉండి, మీకు రుణమాఫీ జరగకపోతే ఈ 8374852619 వాట్సప్ నంబర్‌కి మీ వివరాలు పంపాలని మాజీ వ్యవసాయశాఖ మంత్రి నిరంజన్ రెడ్డి సూచించారు. మా తెలంగాణ భవన్‌లో ఇద్దరు వ్యక్తులను ఈ సమస్య మీదనే నియమించాం అని ఆయన తెలిపారు. తెలంగాణ రైతాంగానికి విజ్ఞప్తి చేస్తున్నాం. మీ పేర పట్టాదార్ పాస్ బుక్ కలిగి ఉండి, అదే పాస్ బుక్ మీద రుణం పొంది ఉండి, లక్ష కానీ, లక్షన్నర లోపు కానీ.. మాఫీ కాకపోతే బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం తెలంగాణ భవన్‌కు ఆ వివరాలు పంపొచ్చు అని నిరంజన్ రెడ్డి తెలిపారు. ఏ సర్వే నంబర్ మీద రుణం పొందారు.. ఏ గ్రామం, ఏ బ్యాంకు నుంచి రుణం తీసుకున్నారు అనే వివరాలతో ఇతర విషయాలను 8374852619 అనే నంబర్‌కు వాట్సాప్ చేయాలని సూచించారు. వివరాలతో మీ రిమార్క్స్ కూడా రాయండి. రుణమాఫీ ఎందుకు కాలేదు.. అధికారులు ఏమన్నారు..? వంటి వివరాలు రాసి పంపించండి అని నిరంజన్ రెడ్డి కోరారు. ఈ వివరాలన్నింటినీ రాష్ట్ర ప్రభుత్వానికి సమర్పించి మాట్లాడుతాం. చర్చకు పెడుతాం. ప్రభుత్వం ఏం చెబుతదో ఆ వివరాలన్నింటిని సమాజానికి చెబుతాం. ప్రత్యక్షంగా మాటలు అవసరం లేదు.. ఎంత మందికి వచ్చాయి.. ఎంత మందికి రాలేదో తెలుసుకుందాం. రుణమాఫీ కాని వారికి కూడా వచ్చినట్లు చెబుతూ రైతులను, ప్రజలను మోసం చేస్తోంది కాంగ్రెస్ ప్రభుత్వం.

# రాజమౌళి సినిమాలో నటించడం లేదన్న విక్రమ్



దర్శక దిగ్గజం ఎస్ఎస్ రాజమౌళి, సూపర్ స్టార్ మహేశ్ బాబు కాంబోలో సినిమా రానున్న విషయం తెలిసిందే. బాహుబలి, ఆర్ఆర్ఆర్ తర్వాత రాజమౌళి దర్శకత్వంలో ఈ మూవీ వస్తుండటంతో మూవీపై భారీ అంచనాలు ఉన్నాయి. ఎస్ఎస్ఎంబీ 29గా వస్తున్న ఈ ప్రాజెక్ట్ హాలీవుడ్ స్థాయికి ఏ మాత్రం తగ్గకుండా ఉంటుందని రాజమౌళి అప్పట్లో వెల్లడించాడు. అయితే ఈ ప్రాజెక్ట్ ఎప్పుడు స్టార్ట్ కాబోతుందనే దానిపై మాత్రం క్లారిటీ ఇవ్వలేదు జక్కన్న. ప్రస్తుతం ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించి పోస్ట్ ప్రొడక్షన్ పనులతో పాటు నటినటుల ఎంపిక జరుగుతుంది. ఇప్పటికే ఈ మూవీలో మళయాళ నటుడు పృథ్వీరాజ్ సుకుమారన్ నటించబోతున్నట్లు వార్తలు వస్తున్న విషయం తెలిసిందే. ఈ సినిమాలో పృథ్వీరాజ్‌ప్రతినాయకుడి పాత్రలో కనిపించనున్నట్లు సమాచారం. ఇదిలావుంటే తాజాగా ఈ సినిమాలో మరో స్టార్ హీరో నటించబోతున్నట్లు తెలుస్తుంది. ఈ చిత్రంలో తమిళ హీరో చియాన్ విక్రమ్ నటించబోతున్నట్లు వార్తలు వచ్చాయి. ఈ వార్తలపై విక్రమ్ స్పందించాడు. తాను ఈ సినిమాలో నటించడం లేదన్నారు. విక్రమ్ కథానాయకుడిగా వస్తున్న తాజా చిత్రం తంగలాన్. ఈ సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్ ఆదివారం హైదరాబాద్‌లో జరిగింది. ఈ సందర్భంగా విక్రమ్ మీడియాతో మాట్లాడుతూ.. మహేశ్ ,రాజమౌళి కాంబోలో వస్తున్న సినిమాపై మేము ఇప్పటివరకు మాట్లాడలేదు. ఆ టాపిక్ కూడా రాలేదు అంటూ విక్రమ్ వెల్లడించాడు.

# ప్రభాస్ సరసన మరోమారు త్రిష



వెండితెరపై కొన్ని జోడీలు ఎప్పుడూ ప్రత్యేకమే. అలాంటి వాటిలో ప్రభాస్- త్రిష జంట ఒకటి. ఇప్పటికే వీళ్లిద్దరూ కలిసి మూడు సినిమాల్లో కనిపించారు. ఇప్పుడు మరోసారి వీరు స్క్రీన్‌పై మెరవనున్నారనే వార్త సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ప్రభాస్- త్రిష కలిసి నటించిన 'వర్షం', 'బుజ్జిగాడు', 'పౌర్ణమి' సినిమాలు వినోదాన్ని పంచాయి. ఇప్పుడు మరోసారి ఈ జోడీ 'స్పిరిట్'తో ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమైనట్లు తెలుస్తోంది. సందీప్ రెడ్డి వంగా దర్శకత్వంలో ప్రభాస్ హీరోగా 'స్పిరిట్' రానున్న విషయం తెలిసిందే. ఈ చిత్రంలో హీరోయిన్‌గా త్రిషను ఎంపికచేయాలనే ఆలోచనలో ఉందట చిత్రబృందం. ఇప్పటికే ఆమెతో సంప్రదింపులు జరిపినట్లు టాక్ వినిపిస్తోంది. ఆమె గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు కూడా పలు మీడియాల్లో వార్తలు వస్తున్నాయి.

భారీ బడ్జెట్‌తో దీన్ని తెరకెక్కించనున్నారు. స్క్రిప్ట్‌కు సంబంధించిన ప్రాథమిక పనులు దాదాపు పూర్తయినట్లు దర్శకుడు సందీప్ ఇటీవల ఓ ఇంటర్వ్యూలో తెలిపారు. ఈ ఏడాది చివర్లో చిత్రీకరణ మొదలు పెట్టేందుకు సన్నాహాలు చేస్తున్నారు. పూర్తి యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా ముస్తాబు కానున్న ఈ చిత్రంలో ప్రభాస్ శక్తిమంతమైన పోలీసు పాత్రలో కనిపించనున్నారు. ప్రస్తుతం ప్రభాస్ 'రాజాసాబ్'తో బిజీగా ఉన్నారు. మారుతి దర్శకత్వంలో రానున్న ఈ చిత్రం వచ్చే ఏడాది వేసవి కానుకగా ఏప్రిల్‌లో ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇక త్రిష తాజాగా 'బృంద' సిరీస్‌తో పలకరించిన సంగతి తెలిసిందే. చిరంజీవి సరసన 'విశ్వంభర'లోనూ కనిపించనున్నారు.



# రంగమార్తాండ క్రెడిట్ అంతా కృష్ణవంశీదే !



క్రియేటివ్ డైరెక్టర్ కృష్ణవంశీ దర్శకత్వంలో రాజ్యశ్యామల ఎంట్టం÷-సైన్మెంట్స్ అండ్ హౌస్ ఫుల్ మూవీస్ బ్యానర్ పై గత ఏడాది ప్రేక్షకుల ముందుకు వచ్చిన చిత్రం రంగమార్తాండ . విమర్శకుల ప్రశంసలు పొందిన ఈ చిత్రంలో రమ్యకృష్ణ, ప్రకాష్ రాజ్ , బ్రహ్మానందం పోటీ పడి నటించారు. దర్శకుడు కృష్ణవంశీ అద్భుతంగా తీర్చి దిద్దిన ఈ సినిమాకు ఇళయరాజా సంగీతం, సిరివెన్నెల సీతారామశాస్త్రి సాహిత్యం సినిమాకు ప్రతీది ఒక హైలెట్ గా నిలిచాయి. ముఖ్యంగా బ్రహ్మానందం, ప్రకాష్ రాజ్ హాస్పిటల్ ఎపిసోడ్ సినిమా చూసిన పతి ఒక్కరిని కంటతడి పెట్టించి చక్రపాణి, రాఘవరావు పాత్రలు కొంతకాలం ప్రేక్షకుల మనసులో చెరగని ముద్ర వేసుకునేలా చేశాయి. అయితే ఈ చిత్రం గత సంవత్సరం థియేటర్లలో విడుదలై కమర్షియల్‌గా విజయం సాధించకున్నా తాజాగా జరిగిన 69వ ఫిలిం ఫేర్ అవార్డ్స్ సౌత్‌లో రంగమార్తాండ సినిమాకు రెండు అవార్డ్స్ వరించాయి. బెస్ట్ యాక్టర్ మేల్ క్యాటగిరిలో ప్రక్షాష్ రాజ్ కు అలాగే బెస్ట్ సపోర్టింగ్ యాక్టర్ మేల్ క్యాటగిరిలో బ్రహ్మానందంకు అవార్డ్స్ రావడం విశేషం.

# ఎన్టీఆర్‌తో కలిసి నటించాలనుంది: కీర్తి






ఫిలింఫేర్ అవార్డు అందుకున్న జోష్‌లో ఉన్న హీరోయిన్ కీర్తి సురేశ్.. ఓ ఇంటర్వ్యూలో తన కెరీర్ గురించి మాట్లాడారు. ఎన్టీఆర్‌తో కలిసి వర్క్ చేయాలను ంటున్నారు. మొదటిసారి ఎన్టీఆర్‌ను 'మహానటి' ఆడియో లాంచ్ ఈవెంట్‌లో చూశాను. ఆయనతో కలిసి వర్క్ చేయాలనుంది. తెరపై మా జంట బాగుంటుంది. 'మహానటి' హిట్ తర్వాత ఆయన మా టీమ్ అందరికీ పార్టీ ఇచ్చారు. చాలా మంచి వ్యక్తి. ఎనర్జిటిక్‌గా ఉంటారు అని తన మనసులో మాటను కీర్తి బయటపెట్టారు. ఇక ఫిలింఫేర్ ఈవెంట్‌లో మీడియాతో కీర్తి మాట్లాడుతూ.. అవకాశం వస్తే ఒక్కరోజు అల్లు అర్జున్‌లా లైఫ్ లీడ్ చేయాలను కుంటానని చెప్పారు. ఆయనకు ప్రజల్లో విపరీతమైన ఫ్యాన్ ఫాలోయింగ్ ఉందన్నారు. ఆయనలా డ్యాన్స్ చేయాలనుకుం టున్నానని చెప్పారు. ప్రస్తుతం కీర్తి సురేశ్ నాలుగు సినిమాలతో బిజీగా ఉన్నారు. ఆమె ప్రధాన పాత్రలో సుమన్ కుమార్ తెరకెక్కిస్తున్న వినోదాత్మక చిత్రం 'రఘుతాత'. ఈ చిత్రం ట్రైలర్ ఇటీవల విడుదలై మంచి ప్రేక్షకాదరణ సొంతం చేసుకుంది. హిందీ రాని ఓ తమిళ అమ్మాయి ఎలాంటి పరిస్థితులను ఎదుర్కొందనే నేపథ్యంలో ఈ చిత్రం రానుంది. ఆగస్టు 15న ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమైంది.

# శరవేగంగా 'పుష్ప-2'షూటింగ్



అద్భుతంగా పతాక సన్నివేశాల చిత్రీకరణఐకాన్‌స్టార్ అల్లు అర్జున్ కథానాయకుడిగా నటిస్తున్న చిత్రం 'పుష్ప-2'. ది రూల్ బ్రిలియంట్ డైరెక్టర్ సుకుమార్ దర్శకత్వంలో అత్యంత ప్రతిష్మాత్మకమైన పాన్ ఇండియా చిత్రంగా తెరకెక్కుతోంది. ఈ చిత్రాన్ని మైత్రీ మూవీ మేకర్స్ , సుకుమార్ రైటింగ్స్‌తో కలిసి నవీన్ ఎర్నేని, వై. రవిశంకర్ నిర్మిస్తున్నారు. ఇప్పటికే ఈ చిత్రానికి సంబంధించిన విడుదలైన ప్రతి ప్రమోషన్ కంటెంట్ అందరిలోనూ అంచనాలు రెట్టింపు చేశాయి. ఈక్రమంలోనే టీజర్‌తో పాటు విడుదలైన రెండు పాటలకు అనూహ్య స్పందన వచ్చింది. రోజురోజు కు అంచనాలు పెంచుకుంటున్న ఈ చిత్రం గురించి ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకులు ఎదురు చూస్తున్నారు. అయితే.. గత కొంతకాలంగా పుష్ప2 సినిమా విషయంలో జరుగుతున్న, వస్తున్న వార్తలకు ఎట్టకేలకు ఎండ్ కార్డ్ పడింది. సినిమా షూటింగ్ ఆగిపోయిందని, ఫహాద్‌తో ఏదో ఇష్యూ ఉందని, అల్లు అర్జున్ గడ్డం తీసివేసి ట్రిప్‌కు వెళ్లాడంటూ ఒకటికి రెండు వార్తలు సోషల్‌మీడియాలో తెగ ప్రచారం జరిగాయి. ఇప్పుడు వీటన్నింటికీ చెక్ పెడుతూ మూవీ టీం సాలీడ్ అప్డేట్ ఇచ్చింది. ఈ మేరకు ప్రస్తుతం సినిమాకు సంబంధించి కీలక ప్రకటన చేసింది. ప్రస్తుతం ఈ చిత్రం షూటింగ్ రామోజీలో భారీ వ్యయంతో వేసిన సెట్‌లో చాలా లావిష్‌గా జరుగుతుందని, సినిమా పతాక సన్నివేశాలు అత్యంత అద్భుతంగా చిత్రీకరించే పనిలో నిమగ్నమై ఉన్నట్లు తెలిపారు. హీరోతో పాటు సినిమాలోని కీలక నటులు పాల్గొంటున్నా రని, సినిమాకు ఈ సన్నివేశాలు ఎంతో హైలైట్‌గా ఉండబోతున్నాయని, రేపు థియేటర్‌లో ఈ పతాక సన్నివేశాలు గూస్ బంప్స్ వచ్చేలా ఉంటాయని అంటున్నారు. డిసెంబర్ 6న ప్రపంచ వ్యాప్తంగా విడుదల చేస్తున్నట్లు ప్రకటించారు. ఇకపోతే 'పుష్ప 2'. ఈ సినిమా గురించి నిర్మాత బన్నీ వాసు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.


# ఆయ్ సినిమాతో వస్తున్న నార్నే నితిన్



మ్యాడ్ సినిమాతో గతేడాది హిట్ కొట్టిన అగ్ర నటుడు ఎన్టీఆర్ బావమరిది నార్నే నితిన్ ఈసారి మరో ఫన్ ఎంటర్‌టైనర్‌తో ప్రేక్షకుల ముందుకు వస్తున్నాడు. నార్నే నితిన్, నయన్ సారిక ప్రధాన పాత్రల్లో వస్తున్న తాజా చిత్రం ఆయ్. ఈ సినిమాను ఇండిపెండెన్స్ డే కానుకగా ఆగష్టు 15న విడుదల చేయనున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. ఈ సందర్భంగా ట్రైలర్‌ను విడుదల చేశారు మేకర్స్. ట్రైలర్ చూస్తుంటే గోదావరి బ్యాక్‌డ్రాప్‌లో లవ్ అండ్ కామెడీ ఎంటర్‌టైనర్‌గా ఈ సినిమా రానున్నట్లు తెలుస్తుంది. అయితే ఆయ్ మూవీ ట్రైలర్, పాటలు చూసిన ప్రేక్షకులు ఈ మూవీ యూత్‌ని బాగాఆకట్టుకోబోతుందని చెబుతున్నారు. మరోవైపు ఆయ్ సినిమా గీతా ఆర్ట్స్2 పిక్చర్స్ బ్యానర్ పై తెరకెక్కుతుండటం మూవీ విడుదల తర్వాత రాఖీ పండుగతో పాటు లాంగ్ వీకెండ్ వస్తుండటంతో మూవీకి ప్లస్ అయ్యే అవకాశం ఉన్నట్లు చిత్రయూనిట్ అలోచిస్తున్నట్లు సమాచారం. అయితే అదేరోజు టాలీవుడ్‌లో రెండు పెద్ద సినిమాలు రిలీజ్ కాబోతున్నాయి. రామ్ పోతినేని డబుల్ ఇస్మార్ట్‌తో పాటు రవితేజ మిస్టర్ బచ్చన్ సినిమాలు ఆగష్టు 15న ప్రేక్షకుల ముందుకు వస్తున్నాయి. ఇప్పటికే ఈ రెండు సినిమాలు థియేటర్‌లు లేక కొట్టుకుంటుంటే ఈ మధ్యలోకి ఎన్టీఆర్ బావమరిది చిత్రం ఆయ్ వచ్చి చేరింది. అంజి కంచిపల్లి ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తుండగా.. రామ్ మిరియాల ఈ సినిమాకు మ్యూజిక్ అందిస్తుండటంతో ఈ సినిమాపై అంచనాలు అంతకంతకూ పెరుగుతున్నాయి. ఆయ్ సినిమాకు ప్రమోషన్స్ భారీ స్థాయిలో చేస్తే మాత్రం ఈ సినిమాకు ప్లస్ అవుతుందని చెప్పవచ్చు. ఎక్కువ మొత్తం బ్జడెట్ తో ఈ సినిమా తెరకెక్కుతోందని తెలుస్తోంది.

# ముగ్గురు భామలతో కార్తీ

హీరో కార్తీ ముగ్గురు భామలతో రొమాన్స్ చేయనున్నారు. పీఎస్ మిత్రన్ దర్శకత్వంలో 2022లో వచ్చిన 'సర్దార్' చిత్రం రెండో భాగం తెరకెక్కుతుంది. తొలి భాగంలో హీరోయిన్లుగా రాశీఖన్నా , రజీషా విజయన్ , లైలా నటించారు. ఈ సినిమా ప్రేక్షకాదారణ పొందడంతో పాటు నిర్మాతలకు, పంపిణీదారులకు లాభాల పంట పడించింది. ఇందులో హీరో కార్తీ రా అధికారిగా, పోలీస్ ఆఫీసర్ పాత్రల్లో తండ్రీకొడుకులుగా నటించారు.



ఇపుడు ఈ చిత్రానికి సీక్వెల్ రూపొం దిస్తున్నారు. ఇటీవలే సెట్స్‌పైకి తీసుకెళ్ళారు. దర్శక నటుడు ఎస్‌జే సూర్య వంటి పలువురు అగ్ర నటులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. అయితే, హీరోయిన్లుగా తొలి భాగంలో నటించిన వారిని కాకుండా కొత్త వారిని తీసుకోవాలని దర్శక నిర్మాతలు భావిస్తున్నారు. ఇందుకోసం మాళవికా మోహనన్ , ప్రియాంకా మోహన్‌తో పాటు టాలీవుడ్ హీరోయిన్ ఆషికా రంగనాథన్ ను ఎంపిక చేసినట్టు సమాచారం.